విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 02 జూన్ 2024 | 8 పేజీలు

కూటమికే జై కొడుతున్న ఎగ్జిట్ పల్స్

◆అత్యధిక సర్వేలు కూటమి వైపే
◆ఉత్సాహంలో తెలుగు తమ్ముళ్లు
◆పెరుగుతున్న బెట్టింగ్స్
◆ఉమ్మడి జిల్లాలో 7 నుంచి 8 టీడీపీ, 4 నుంచి 5 వైకాపా
◆ 4న కౌంటింగ్
◆పూర్తయిన ఏర్పాట్లు



విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమే అధికారంలోకి రాబోతుందని ఎగ్జిట్ పోల్ సర్వేలు వెల్లడించాయి. దేశంలో ఎన్డీఏ కూటమి మరోసారి అధికారాన్ని చేజిక్కించుకోబోతున్నట్లు ప్రకటించాయి. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి 90 నుంచి 120 వరకు ఎక్కువ సీట్లు సాధిస్తుందని తద్వారా అధికారాన్ని చేజిక్కించుకుంటుందని 10 ఎగ్జిట్‌పల్స్ సర్వేలు వెల్లడించగా ఆరాతో పాటు మరో రెండు మూడు సర్వే సంస్థలు మాత్రమే మరోసారి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాబోతున్నట్లు ప్రకటించారు. మొత్తం మీద ఎగ్జిట్‌పల్స్‌ను పరిశీలిస్తే తెలుగుదేశం పార్టీ 95 నుంచి 110 స్థానాల్లో వైకాపా 45 నుంచి 60 స్థానాలు, జనసేన 14 నుంచి 16, బాజాపా రెండు నుంచి 5 స్థానాల్లో విజయకేతనం సాధించవచ్చన్న ఎక్కువ సర్వే సంస్థలు వెల్లడించాయి. దీంతో తెలుగుదేశం పార్టీ నేతల్లో నూతన ఉత్సాహం ఏర్పడింది. తాము అధికారంలోకి రాబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ఎగ్జిట్‌పోల్స్ తలక్రిందలవుతాయని మరోసారి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తారని, వైకాపా నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద ఎగ్జిట్‌పోల్స్‌పై ఎదురు చూస్తున్న జనానికి కేంద్రంలోను, రాష్ట్రంలోను ఎవరు అధికారంలోకి వస్తారనేదానిపై ఒక అవగాహనకు వచ్చారు. అయితే నేషనల్ చానల్ సర్వే మాత్రం వైసీపీకే పట్టం కట్టాయి. ఎంపీ స్థానాల్లో, అసెంబ్లీ స్తానాల్లోను వైకాపా విజయం సాధిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశాయి. రాష్ట్రంలో కూటమి విజయం తధ్యమంటూ అత్యధిక సర్వే సంస్థలు ఎగ్జిట్‌పోల్స్ ప్రకటించడంతో తెలుగుదేశం పార్టీ నేతలు ఆనందోత్సవాల్లో ఉన్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా బెట్టింగ్స్ కూడా బాగా పెరిగాయి. నిన్న మొన్నటి వరకు ఎగ్జిట్ పోల్స్‌ను బట్టి బెట్టింగ్స్‌కు పాల్పడదామనుకున్న వారు ఎగ్జిట్‌పోల్స్ సర్వేలు వెల్లడి కావడంతో ఎవరు అధికారం చేపట్టబోయేది 80 శాతం వరకు ఖరారు కావడంతో ఇక గెలుపోటములపైనే ఎగ్జిట్ పోల్స్ చెప్పడంతో బెట్టింగ్స్ కోట్లలో పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 4న కౌంటింగ్ ప్రారంభంకానుంది. కౌంటింగ్‌కు అధికార యం త్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇక నాలుగు వరకు తుది ఫలితాలపై ఎదురు చూడక తప్పదు.

ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

- కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రకటించారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలోని ఓట్ల లెక్కింపు కేంద్రాలు,స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా,జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ కలిసి శనివారం పరిశీలించారు.జిల్లాలోని 6 నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూముల భద్రత,కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు.సీసీ కెమెరాల పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు.అధికారులు,పోటీలో ఉండే అభ్యర్థులు,వారి ఏజెంట్లు లోపలికి వెళ్లే మార్గాలకు సూచిక బోర్డులు స్పష్టంగా ఉండేలా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈసిఐ మార్గదర్శకాల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలు సంసిద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు.ఈ నెల నాలుగో తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనున్నందున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో 14 ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఉండగా,12 కేంద్రాలలో ఈవీఎం యంత్రాలు,మిగిలిన మిగతా 2 లో ...

కౌంటింగ్ కేంద్ర నుంచి 2.కి.మీ రెడ్‌జోన్

- బాపట్ల పట్టణం అంతా 144 సెక్షన్ డ్రోన్లతో నిఘా
- నిర్ధేశించిన ప్రదేశాల్లో వాహనాలు పార్కింగ్ చేయాలి
- ఎస్పీ వకుల్‌జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : ఓట్ల లెక్కింపు కేంద్రం నుంచి చూట్టూ 2.కి.మీ మేర రెడ్ జోన్‌గా ప్రకటించామని బాపట్ల పట్టణం అంతా 144 సెక్షన్ అమలు చేస్తున్నామని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ వకుల్‌జిందాల్ హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ రోజు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలకు వచ్చే వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు, ఉద్యోగస్తుల వాహనాలను పార్కింగ్ చేయడానికి సిద్ధం చేసిన అనువైన పార్కింగ్ స్థలాలను శనివారం ఎస్పీ పరిశీలించారు. పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు వారికి కేటాయించిన ప్రదేశలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రతి పార్కింగ్ ప్రదేశాలలో ఏవరి వాహనం, ఏ పార్కింగ్ ప్రదేశంలోకి వెళ్ళాలో అర్థమైయే విధంగా సూచిక బోర్డు లు, ప్లాక్సీలు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాహనాలను వరుసక్ర కమంలో పార్కింగ్ చేయించడానికి తగిన సిబ్బందిని నియమించాలని, ఆ ప్రదేశాలలో తీసుకోవలసిన ఇతర భద్రతాపరమైన చర్యలు గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రవేశ మిగతా 2 లో ...

శిధిలావస్థలో
టిడ్కో భవనాలు

◆ఆధ్వానంగా తయారైన గృహా సముదాయాలు
◆ఐదేళ్లుగా నిర్లక్ష్యం
◆చోరికి గురవుతున్న ఇనుము

విశాలాంధ్ర - రేపల్లె : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన టిడ్కో అపార్ట్మెంట్లు ఐదు సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైయ్యాయి. శిథిలం అయిపోయిన ఇళ్లల్లోకి వెళ్లేందుకు ప్రస్తుతం లబ్ధిదారులు భయపడుతున్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పట్టణ పేదల కోసం నిర్మించిన అపార్ట్మెంట్ల పనులు నత్తనడకన సాగుతూ కోట్ల రూపాయలు టీడీపీ ప్రభుత్వం హయాంలో ఇలాంటి తప్పిదాలతో ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిందని ప్రజలు విమర్శిస్తున్నారు. భవన నిర్మాణ పనులు పూర్తిగా అర్ధాంతరంగా నిలిచిపోయాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఐదు సంవత్సరాలుగా పనులు పూర్తి చేయడంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో భవన సముదాయాలు శిథిలావస్థకు చేరింది. గుబురుగా పిచ్చి మొక్కలు ,ముళ్ళ పొదలు,

అలుముకుని విష సర్పాలకు నిలయంగా మారింది.రేపల్లె మండలం అరవపల్లి పంచాయతీ శివారు గుంటూరు వారి ఎస్సీ కాలనీ సమీపంలో 11 ఎకరాలలో ఈ గృహాలను నిర్మాణ పనులకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రభుత్వం చేపట్టింది 1373 మంది లబ్ధిదారులకు ఈ అపార్ట్మెంట్లలో గదులను మంజూరు కాగా లబ్ధిదారుల నుంచి 12,500, 50000, లక్ష రూపాయలు సింగిల్, డబుల్ బెడ్ రూములకు, టిడిపి ప్రభుత్వ హయాంలోనే లబ్ధిదారులు నగదు చెల్లించారు. అయితే నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. పనులు నిలిచిపోవడంతో భవనాలు పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరాయి. బేస్మెంట్ లెవల్‌లో ఉన్న అపార్ట్మెంట్, మూడో అంతస్తు పైన ఉన్న ఇనుప సువ్వలు తుప్పు పట్టి వంగిపోయి శిధిలావస్థకు చేరాయి. భవనాలకు ఉన్న ఇనుప సువ్వలను కొంతమంది వ్యక్తులు మిషన్లతో కట్ చేసుకుని ఆటోలలో తరలిస్తూ పట్టుబడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. గత కొద్ది రోజులుగా ఈ భవనాల ఇనుప సువ్వలు అపహరణకు గురి కావడం సమీప గృహాల వారు చూసి వారిని పట్టుకుని పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలియ వచ్చింది.అంతేకాకుండా టిడ్కో గృహాల ప్రాంగణాలు త్రాగుబోతులు, జూదం, వ్యభిచారం స్థావరాలుగా మారిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి రానున్న రోజులలో ఈ అపార్ట్మెంట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని పేదల సొంతింటి కలను నిజం చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. రేపల్లె పట్టణానికి ఈ అపార్ట్మెంట్లు ఐదు కిలోమీటర్ల దూరంలో మాగాణి పొలాల్లో ఉండటంతో లబ్ధిదారులు ఆసక్తి చూపకపోవడంతో వైయస్సార్ ప్రభుత్వం హయాంలో రేపల్లె పట్టణంలోని 18 వ వార్డులో చివర భూములను కొనుగోలు చేసి జగనన్న కాలనీగా నామకరణ చేసింది. సుమారు 3 వేలమంది లబ్ధిదారులకు పక్కా గృహాలు నిర్మించుకునేందుకు వారికి కావలసిన నగదు, సిమెంటు, ఐరన్, ఇసుకను లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేయడంతో చక చక నివాస భవనాలను లబ్ధిదారులే నిర్మించుకున్నారు.

కౌంటింగ్ కేంద్ర నుంచి 2.కి.మీ రెడ్‌జోన్

మొదటి పేజీ తరువాయి

ద్వారానికి 100 మీటర్ల దూరంలో ఏర్పాటుచేసిన బ్యారిగేట్స్ వద్ద అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహించడానికి వచ్చే ప్రభుత్వ ఉద్యోగులు వారి వాహనం నుంచి దిగి కౌంటింగ్ కేంద్రాలలోకి వెళ్ళాలని వారు వచ్చిన వాహనాన్ని వారికి సూచించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రానికి వచ్చు అభ్యర్థులందరి వాహనాలను కమ్మ కళ్యాణమండపం ప్రక్కన, దాని ఎదురుగా ఉన్న రెండు ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రానికి వచ్చు అధికారులకు, సిబ్బందికి (పోలీసు, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ అధికారులు) విలియంబూత్ కాలేజీ వద్ద పార్కింగ్ ప్రదేశం కేటాయించడం జరిగిందన్నారు. పర్చూరు, చీరాల, అద్దంకి వైపు నుండి వచ్చు టీడీపి, మిత్ర పక్షాల ఏజెంట్‌లకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు చీరాల రోడ్డులోని ఓ-జంక్షన్ సమీపంలో రాయల్ మెరైన్ వద్ద వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. పర్చూరు, చీరాల, అద్దంకి వైపు నుండి వచ్చు వై.యస్.ఆర్.సి.పీ పార్టీ ఏజెంట్లకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు వెదుళ్ళపల్లి బ్రిడ్జ్ వద్ద గల బదిరుల పాఠశాలలో గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. రేపల్లె, వేమూరు, బాపట్ల వైపు నుండి వచ్చు టీడిపి, మిత్ర పక్షాల ఏజెంట్ లకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు బి.ఇ.సి కాలేజీ వెనుక వైపు సుబ్బారెడ్డి పాలెం రోడ్ వద్ద గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. రేపల్లె, వేమూరు, బాపట్ల వైపు నుండి వచ్చు వై.యస్.ఆర్.సి.పీ పార్టీ ఏజెంట్లకు నాగేంద్రపురం వెళ్ళే రోడ్డు ప్రక్కన గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. రేపల్లె, వేమూరు, బాపట్ల వైపు నుండి వచ్చు కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు బి.ఇ.సి కళాశాల వెనుక వైపు సుబ్బారెడ్డి పాలెం రోడ్ ప్రక్కన గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలపై వచ్చే అధికారులు, ఎజెంట్ లు అందరూ బి.ఇ.సి కళాశాల పక్కన 100 మీటర్ల పరిధి నుండి 200 మీటర్ల వరకు ఉన్న రోడ్డు మార్జిన్‌లో పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించడానికి వచ్చే ఉద్యోగస్తులు తప్ప ఇతరులు ఎవరిని కౌంటింగ్ జరిగే కళాశాల పరిసరాలలోకి అనుమతి లేదని, ఒక వేళ అభ్యర్థులు, ఏజంట్లుతో పాటు ఇతరులు ఎవరైన వచ్చిన వారిని పంపించివేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల కౌంటింగ్ రోజు కళాశాల చుట్టు 2 కిమీ పరిధిని రెడ్ జోన్‌గా పరిగణించడంతో పాటు బాపట్ల పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అంతేకాకుండా బాపట్ల పట్టణంలో పూర్తి నిఘా ఉంచుట నిమిత్తం రెండు డ్రోన్లను ఎగురవేయ్యడం జరుగుతుందని, వాటి ద్వారా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎవరైనా ఉన్న, పట్టణంలో ఎక్కడైనా ప్రజలు సమూహంగా చేరిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సాధారణ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు వారివారి ఇంటివద్దనే ఉండి ప్రసారమాధ్యమాల ద్వారా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను వీక్షించాలని, కౌంటింగ్ కేంద్రల పరిసరాల వద్దకు రావద్దని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి మురళీకృష్ణ , బాపట్ల రూరల్ సిఐ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

రెండు కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తామన్నారు.అఫీషియల్ కమ్యూనికేషన్, పబ్లిక్ కమ్యూనికేషన్, మీడియా సెంటర్‌లను ఏర్పాటు చేశామన్నారు.కళాశాల ప్రవేశ ద్వారం నుంచి 100 మీటర్ల లోపు వాహనాలకు అనుమతి లేనందున అందరూ నడిచి రావాల్సి ఉంటుంద న్నారు.వాహనాలకు పార్కింగ్ జోన్ సిద్ధం చేశామన్నారు.బ్యారికేడ్లు ఏర్పాటు వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ డివైసులు లోపలికి అనుమతించేది లేదని స్పష్టం చేశారు.ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది ఉదయం 5 గంటలకు కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు.ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు,ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని పామూరు రోడ్డులో ఉన్నటువంటి శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఉదయాన్నే పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామికి ముఖ్యమైన తమలపాకు పూజను నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంపై మేళతాళాలు, డప్పుల వాయిద్యాలతో విచిత్ర వేషధారణలు చిన్నారుల కోలాటంతో మండల కేంద్రమైన సీఎస్‌పురం పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

మండలానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలకు త్రాగునీరు సమస్య మరియు ఏవైనా ఇతర సమస్యలు తలెత్తకుండా అధికారులు అన్ని విధాల సహకరించాలని మండల ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డి ల అధ్యక్షతన సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని దేవరకొండ సుజాత మాట్లాడుతూ ఈ ఏడాది అనగా 2024-25 విద్యా సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత అధి కారుల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేశారని తెలిపారు. ఈ కళాశాల మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో ఉన్నాయని త్వరలో జూని యర్ కాలేజీకి కావలసిన సౌకర్యాలు అన్నింటిని సమకూర్చడం కూడా జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో చదివిన పదవ తరగతి పిల్లలతో పాటు

మండల స్థాయిలో ఉన్న పాఠశాలలో చదివిన బాలబాలికలందరినీ ఆయా గ్రామాలలోని ప్రజా ప్రతినిధులందరూ చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరింది. ఈ ఏడాది నుండి అన్ని రకాల గ్రూపులతో జూనియర్ తరగతులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని బాల, బాలికలు 10వ తరగతితో వారి విద్యను ఆపివేయకుండా ఉన్నత చదువులు చదువుకోవ డానికి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలఉండడం ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉప యోగపడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని విద్యాభివృద్ధికి కృషి చేయాలని, దీంతో అక్షరాస్యత శాతం పెరుగు తుందని కూడా అన్నారు. అనంతరం ముఖ్యమైన కొన్నిశాఖలైన వ్యవసాయం,ఆర్డబ్ల్యూఎస్,. ఏపిఎం, విద్యుత్తు, ఈఓఆర్‌డి మరికొన్ని శాఖల అధికారులు అజెండా ప్రకటించకపోయిన అన్ని సమస్యలపై సమీక్షించడం జరిగింది. తహసీల్దార్ తప్ప, ఎంపీడీవో చంద్రశేఖరరావు, అన్నిపంచాయతీల సెక్రటరీలు,సంబంధిత అధికారు లైనమండల వ్యవసాయాధికారి టీవెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్, డి ఈ నాగరాజు, విద్యుత్ ఏ ఈ హనుమనాయక్ మండల విద్యాశాఖ అధికారిని దేవరకొండ సుజా త, ఏపిఎం డి పిచ్చయ్య, మండల పశువైద్యాధి కారిని నందన, అంగన్వాడిసూపర్వైజర్ కృష్ణవేణి, మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిని డాక్టర్ సోనీ, ఏపీవో కొండయ్య, పంచాయతీరాజ్ ఏయ్యండా/శ్రీనివాసరెడ్డి,గ్రామపంచాయతీసెక్రటరీలు పాల్గొనగా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు తక్కువ స్థాయిలోపాల్గొన్నారు.సమావేశానికిహాజరుకావాలని ఎంపీడీవోచంద్రశేఖర్రవుజాప్రతినిధులకుతెలియపర చినప్పటికీకార్యాలయానికి ప్రజాప్రతినిధులు ఎవరు పెద్దగా చేరుకోకపోవడం గమనార్హం, దీంతో సమా వేశం వాయిదా పడుతుందను కొనేతరుణంలో కొంత ఆలస్యమైనప్పటికి కోరం సరిపోవడంతో స మస్యలపై ఎలాంటి ఒడుదుడు కులు లేకుండా సప్పగాసజావుగాసమావేశం జరిగింది.

ప్రత్యేక అవసరాలు పిల్లల సర్వే

విశాలాంధ్ర-టంగుటూరు : ప్రత్యేక అవసరాలు గల పిల్లల సర్వే (చైల్డ్ వెల్ఫేర్ ఫర్ స్పెషల్ నీడ్స్) మే ఒకటవ తేదీ నుండి జూన్ 9 వరకు టంగుటూరు మండలంలో నిర్వహిస్తు న్నామని ఎంఈఓ 2 తన్నీరు బాలాజీ తెలియజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం ప్రత్యేక అవసరాలు కలిగిన 18 సంవత్సరాల లోపు వయసు ఉన్న పిల్లల్ని గుర్తించి వారిని రిజిస్టర్ చేసి స్థానిక పాఠశాలలో కానీ టంగుటూరు పురం సెంటర్లో గల భవిత కేంద్రంలో ప్రవేశం కల్పించడం అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మానసిక శారీ రక వైకల్యం గల పిల్లల్ని గుర్తించి వారికి ప్రభు త్వం అందించే ప్రత్యేక సదుపాయాలు అందేలా చేయడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రతినెల సంరక్షకుల భత్యం, రవాణా భత్యం, మరియు స్టైఫండ్, అవసరమైన చిన్నచిన్న శస్త్ర చికిత్సలు, మూడు చక్రాల రిక్షాలు, సదరం సర్టిఫికేట్, అవసరమైన వారికి ఫిజియోథెరపీ వంటి సదుపాయాలు

కల్పించబడతాయని తెలిపారు. ప్రత్యేక శిక్షణ కలిగిన ఉపాధ్యాయులచే వారికి బోధన ఉంటుందని, ఈ సర్వేలో భాగంగా ఈరోజు పుల్లారెడ్డి పాలెం ఆలకూరపాడు వల్లూరు గ్రామా లలో సర్వే నిర్వహించి నలుగురు విద్యార్థుల్ని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్ని నలుగురిని గుర్తించామని తెలిపారు. ఇప్పటివరకు టంగు టూరు మండలంలో 30 మంది సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లల్ని గుర్తించామని అన్నారు. అంతేకాకుండా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు ఎవరి దృష్టిలో ఉన్న మండల విద్యాశాఖ అధికారి కార్యా లయానికి తెలియజేసి విద్యార్థుల భవితకు పునాది వేయగలరని ఎంఈఓ 2 తన్నీరు బాలాజీ పేర్కొన్నారు. టంగుటూరు భవితా సెంటర్ టీచర్లు శ్రీదేవి ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు

గ్రామాల్లో అలజడి సృష్టిస్తే రౌడీషీట్ ఓపెన్‌చేస్తాం

- ఎస్ఐ ప్రేమ్‌కుమార్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : గ్రామాల్లో ఎగ్జిట్‌పోల్స్ సందర్భంగా ఏ పార్టీకి చెందిన వారైనా గ్రామాల్లో గొడవలు, అజడులు, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రశక్తే లేదని అలాంటి వారిపై కేసులు నమోదు చేసి రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని స్థానిక ఎస్ఐ ప్రేమ్‌కుమార్ హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికల కోడ్ సందర్భంగా 144 సెక్షన్ ఈ నెల 5వ తేదీ వరకు అమల్లో ఉంటుందని ఎవరైనా రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించినా, గ్రూపుల్లో రెచ్చగొట్టే విధంగా పోస్టింగ్ పెట్టే విధంగా చేసినా అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. ర్యాలీలకు విజయోత్సవ సభలకు ఎ లాంటి అనుమతులు లేవని అన్నారు. ప్రజ లందరూ శాంతియుతంగా సహనంతో మెలగాలని ఆయన మండల ప్రజలకు పిలుపునిచ్చారు.

దివ్యాంగుల సర్వేను పరిశీలించిన ఎంఈవోలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలంలో జరుగుతున్న దివ్యాంగుల సర్వే కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు బి. శామ్యూల్ జాన్ మరియు యం ఇందిరా ప్రసాద్ శనివారం పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలోని నేటికి కొత్తగా 21 మంది దివ్యాంగులను సర్వేలో గుర్తించి నమోదు చేశామని చెప్పారు.ఇంకా గ్రామాల్లో ఎవరైనా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు ఉంటే మండలంలోని ఐఈఆర్టీ టీచర్లకు తెలియజేయాలన్నారు. మండల ఐఈఆర్టీ టీచర్ టి.తేజ రూపిణీ పాల్గొన్నారు.

ఏపీ గెలుపు ఎన్డీఏ కూటమిదే

- ఎమ్మెల్యే స్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమిది గెలుపుని ఎమ్మెల్యే స్వామి జోస్యం చెప్పారు. కొండెపి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభివృద్ధి ఎమ్మెల్యే స్వామి టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య శనివారం తిరుమలలో కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి నీ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కొండెపి ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ అధికార పార్టీ ఎన్ని విధాల ప్రయత్నాలు చేసిన ప్రజలు ఎన్డీఏ కూటమి కి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఉదయ గిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్. చిత్తూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి గురజాల జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాధవ ప్రసాద్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్ర ప్రింట్ అండ్ స్టైషనరి కమిషనర్‌గా పదవివిరమణ పొందిన మాజీ ఇంటిజెన్సీ ఐజీ వెంకటేశ్వరరావు రిటైర్డ్ కార్యక్రమంలో మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజీ వెంకటేశ్వరరావుకు నారాయణ స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా మాధవ ప్రసాద్ మాట్లాడుతూ పోలీసు వృత్తిలో క్రమశిక్షణ అధికా రిగా సేవలందించిన వెంకటేశ్వరరావుకు పుష్పగు చ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

రాచమల్ల, యువరాజుకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణానికి చెందిన తెదేపా నాయకులు రాష్ట్ర తెదేపా రైతు సంఘం నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, కనిగిరి పట్టణ తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి యువరాజ్ (దర్శి సుబ్రహ్మణ్యం)కు శనివారం పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డితో పాటు రాజకీయ నాయకులు, స్నేహితులు, పట్టణ ప్రముఖులు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళ చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన డ్వామా పీడీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని ఉపాధి హామీ పథకంలో జరుగుతున్నటువంటి పనులను జిల్లా డ్వామా పిడి అర్జున్‌రావు పరిశీలించారు. రామయపాలెం గ్రామములో ఉపాధి పథకం ద్వారా వేసిన ఉద్యానవన శాఖ పంటలను పరిశీలించారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఉపాధి పథకంలో నాణ్యమైన పనులను చేపట్టాలని ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఏపీడి నిర్మలాదేవి, ఎంపీడీఓ రాజ్ కుమార్, ఏపీఓ మంత్రు నాయక్, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, కంప్యూట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలంలో పడమటి నాయుడుపాలెంలో విషాదం చోటుచేసుకుంది. 12 ఏళ్ల ఐజాక్ అనే బాలుడు వాళ్ల తండ్రి దగ్గర నుంచి బైక్ తీసుకొని ఇంకొక ఇద్దరు పిల్లల్ని ఎక్కించుకొని వేగంగా వెళ్లడంతో విద్యుత్ స్తంభానికి ఢీకొని అక్కడికక్కడే మరణించాడు. మిగిలిన ఇద్దరు పిల్లలు చందు ఆనంద్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు చీమకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో సువర్చలా సహిత ప్రసన్నాంజనేయ స్వామి సహస్రనామ అష్టోత్తర అర్చన పూజా కార్యక్రమాలు మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం గణపతి పూజ పుణ్యాహవాచనం, ఉదయం 11 గంటలకు శ్రీరామరక్ష కవచ స్తోత్ర పారాయణం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 12 గంటలకు మహా నైవేద్యం మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు జి సుబ్రహ్మణ్యం, అర్చకులు మృత్యుంజయ శాస్త్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

యర్రకొండపాలెంలో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం: యర్రగొండపాలెం పట్టణంలోని పుల్లలచెరువు రోడ్డులో గల ఎన్టీఆర్ కాలనిలో నల్లబోతుల ప్రసాద్ అనే వ్యక్తి నివాసముంటున్న గుడారం ప్రమాదవశాత్తు తగలబడి పూర్తిగా దగ్ధమై సర్వం కోల్పోయి రోధిస్తున్న బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కరోనా సమయంలో ఈ కాలనీలో తనవంతు కుటుంబాలకు సహాయం అందించానని, అలాగే ప్రతి ఒక్కరు ఇలా జరిగిన కుటుంబాలకు తనవంతు మానవ దృక్పథంతో ఈ కుటుంబానికి సహాయం అందించాలని కోరారు.

బాలినేని చెప్తే కేసులు పెడతారా

- కేసులతో సంబంధం లేని 62 మందిపై రౌడీ షీట్లు ఓపెన్ చేస్తారు
- బాలినేని, ఆయన కుమారుడు, కోడలు పై రౌడీ షీట్లు ఓపెన్ చేయాలి
- కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు టీడీపీ అండగా ఉంటుంది
- వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే
- అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి లెక్కలు తేలుస్తాం
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల ఫైర్

విశాలాంధ్ర-ఒంగోలు : రిమ్స్ ఘటనలో బాలినేని శ్రీనివాసుల రెడ్డి చెప్పిన వారిపై రౌడీ షీట్ ఎలా ఓపెన్ చేస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో దామచర్ల మాట్లాడారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ 2000 మందితో ఒంగోలు రిమ్స్ కు వచ్చి విధ్వంసం సృష్టించిన బాలినేని, ఆయన కుమారుడు, ఎన్నికల రోజు పోలింగ్ బూత్ లో చొరపడి, దళితులను చెప్పుతో కొట్టిన బాలినేని కోడలపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. అసలు ఘటన వద్ద లేని, ఘటనకు సంబంధం లేని, పూర్వ నేరచరిత్ర లేని టిడిపి కార్యకర్తలపై రౌడీషీట్లు ఎలా ఓపెన్ చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటివరకు గంజాయి బ్యాచ్ పై ఎటువంటి చర్యలు తీసుకున్నారో పోలీసులు చెప్పాలన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన, వీడియో క్లిప్పింగులు ఫోటోలు ఇచ్చిన ఇప్పటివరకు వైసిపి గుండాలపై ఎన్ని కేసులు పెట్టారు పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని కోరుకుంటున్నాం అన్నారు. కౌంటింగ్ కూడా ప్రశాంతంగా జరగాలని కోరుతున్నామన్నారు. రెండు రోజుల్లో తాము అధికారంలోకి వస్తామని చెప్పారు. తమ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరిని వదిలిపెట్టమన్నారు. పోలీసులపై ప్రైవేట్ కేసులు వేస్తామని హెచ్చరించారు. టిడిపి కార్యకర్తలు నాయకులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

పిల్లలతో పనులు చేయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ఒంగోలు : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జూన్ 1 నుంచి 30వ తేది వరకు జరిగే ప్రత్యేక తనిఖీలను జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ వారి కార్యాలయం నందు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుకాణాలు, వాణిజ్య సంస్థలు, హోటల్, సినిమా థియేటర్, మెకానిక్ షాప్స్, వెల్డింగ్ షాప్స్, ఇటుక బట్టీలు,పొగాకు గ్రేడింగ్ పాయింట్, గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లు, హచరీస్‌లలో చిన్న పిల్లలతో పని చేయిస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, బాల కార్మికులు ఎక్కడైన పనిచేసినట్లు చూసిన వారైన పోలీస్ 100 నకు గాని, చైల్డ్ లైన్ నెంబర్‌లకు గాని సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యురాలు శ్రీమతి బి. పద్మావతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ మాధురి, సహాయ కార్మిక కమీషనర్లు యం.కోటేశ్వరరావు, కె.పవన్ కుమార్, బి అనిత వాణి, సిబ్బంది రాజ్యలక్ష్మి, దినేష్ కుమార్ మరియు సహాయ కార్మిక అధికారులు పాల్గొన్నారు.

మార్నేని వారి ఓసీల పంక్షన్‌లో కోటపాటి

విశాలాంధ్ర-పామూరు : మార్నేని వారి ఓణీల ఫంక్షన్ అనగా అనిల్ గార్డెన్‌లో శనివారం వైభవంగా జరిగింది. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆశీర్వదించిన వారిలో టీడీపీ నాయకులు ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, యారవ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కావటి సుబ్బయ్య, ఇరి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, గల్లా చెన్నయ్య, పువ్వాడ వెంకటేశ్వర్లు (బెంగళూరు) తదితరులు ఉన్నారు.

నిమ్మతోటలను పరిశీలించిన అంజలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో శనివారం నిమ్మతోటలను మండల ఉద్యాన శాఖాధికారి ఎమ్ . అంజలి సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ తెగుళ్లను పరిశీలించి మరియు నీటి యాజమాన్య పద్ధతుల గురించి ఆమె రైతులతో మాట్లాడారు. నీటియాజమాన్యం విషయంలో కొద్దిపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా వేసవిలోను నిమ్మతోటల నుంచి నాణ్యమైన దిగుబడి పొందవచ్చని తెలిపారు.నేల స్వభావం, వాతావరణం, మొక్క వయసు ఆధారంగా ఎంత నీరు పెట్టాలన్నది ఆధారపడి ఉంటుందన్నా రు. పూత,పిందె దశలో ఉంటే తోటకు క్రమం తప్పకుండా నీరందించాలన్నారు. డ్రిప్ పద్ధతిలో అయితే నారు ఆదా కావడంతోపాటు నారు కుళ్ళు తెగులను నివారించవచ్చు అన్నారు.నేరుగా మొదలును తాకే విధంగా నీరు పెడితే వేర్లు దెబ్బతిని మొక్క ఎండిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఎండు ఆకులు లేదా వరిపొట్టు లేదా వేరుశనగ పొట్టును చెట్ల పాదుల్లో వేయడం వల్ల నీరు తొందరగా ఆవిరైపోకుండా ఉంటుందన్నారు.నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో నేల ఆరుదలను గమనిస్తూ ఓ క్రమ పద్ధతిలో నీరు అందించాలన్నారు.అలాగే కొమ్మ కత్తిరింపుల గురించి వివరించారు.ఆకు మడత ఉత్పత్తి ఎక్కువగా ఆశించి ఆకులు రాలిపోవడం గమనించడం జరిగితే వెంటనే వేప నూనె 10,000 పి.పి.యం. 5.మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.అలాగే వాడు/ ఎండకట్టడం పద్ధతి గురించి వివరించారు.సహజంగా నిమ్మజాతి మొక్కలు సంవత్సరం పొడువున పూతన అందిస్తాయి.కాని అలా చేయటం వలన రైతులకు సరైన దిగుబడులు అందవు. కావున ఒక సీజన్లలో మాత్రమే అధిక దిగుబడులను పొందుట కొరకు మొక్కల్లో ఒత్తిడి పెంచి పూతను తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే గజ్జి తెగులు నివారణ గురించి తెలిపారు.తెగులు సోకిన కొమ్మలు కత్తిరించి స్ట్రెప్టోసైక్లిన్ 1గ్రా మరియు బ్లైటాక్స్ 30గ్రా 10 లీటర్ల నీరు వంతున కలిపి 20 రోజుల వ్యవధిలో వర్షాకాలంలో రెండు మూడు సార్లు పిచికారి చేయాలన్నారు.చెట్లు మొదళ్ళపైన,పెద్దకొమ్మలపైనా గట్టి తెగులు ఉంటే ఉన్న బెరడును కత్తితో గోకి బోర్డోపేస్టు పూయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిలు సుమా మరియు రైతులు పాల్గొన్నారు.

'మాలకొండ'కు టీడీపీ శ్రేణులు నివాళులు

విశాలాంధ్ర-పామూరు : స్థానిక పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామంలో టీడీపీ కుటుంబ సభ్యులు దేవరాజు గట్టు. మాలకొండయ్య(పొట్టయ్య) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు శనివారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. టిడిపి నాయకులు ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, ఇరి కోటిరెడ్డి, పాలపర్తి రమణయ్య, దేవరపు మాల్యాద్రి, దేవరాజుగట్టు అనీల్, మాండ్ల రమణయ్య, ఇర్రి.శ్రీను, మాలపటి వెంకటేశ్వర్రెడ్డి,షేక్ ఖాజా రాంతుళ్ళ, తదితరులు మాలకొండయ్యకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

విశాలాంధ్ర-మార్కాపురం : హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పట్టణంలో భక్తుల జన సందోహం మధ్య భారీ ప్రదర్శన జరిగింది. ముందుగా తర్లుపాడు రోడ్డులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నుండి హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. ఈ యాత్ర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్టీసీ బస్టాండ్ కోర్టు సెంటర్ కంభం బస్టాండ్ పాత బస్టాండ్ నాయుడు బజార్ మీదుగా శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి దేవస్థానం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా వాహనంపై శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం పట్టణ ప్రజలను విశేషంగా ఆకర్షించింది అని చెప్పవచ్చు. ఈ యాత్రలో పాల్గొన్న హనుమాన్ భక్తులందరూ జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. యాత్రలో భాగంగా చిన్నపిల్లలు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్య క్రమాలు భక్తులను,ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. యాత్ర సందర్భంగా హనుమాన్ వేషధారణను అలంకరించిన చిన్నారులు ప్రజలను విశేషంగా ఆకర్షించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మైకు అనుమతి లేకపోయినప్పటికీ భక్తులు ఎంతో హుందాగా క్రమశిక్షణతో ప్రదర్శన కొనసాగించారు. ఈ యాత్రకు అగ్ర భాగాన హనుమాన్ శోభాయాత్ర కమిటీ నిర్వాహకులు గోపాలుని హరిహరరావు, బిసి జాతీయ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పానుగంటి మురళి, మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు, హనుమాన్ శోభాయాత్ర కమిటీ సభ్యులు ఇమ్మడిశెట్టి వీరారావు, దేవి శెట్టి చంద్రశేఖర్, భీమవరం వెంకటేశ్వర్ల రెడ్డి, గుంటక వనజాక్షి, కే రామకృష్ణ, వాసవి విద్యాసంస్థల అధినేత కందెపు రంగయ్య, కంభంపాటి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

భారీ బందోబస్తు :- హనుమాన్ జయంతి సందర్భంగా నేడు జరిగిన శోభాయాత్రకు సీఐ ఆవుల వెంకటేశ్వర్ల ఆదేశాల మేరకు పట్టణ ఎస్సై ఎస్ కే. అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. శోభాయాత్ర సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా ఎస్సై అబ్దుల్ రెహ్మాన్ పోలీస్ సిబ్బందితో పర్యవేక్షణ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అందులోను నేడు ఎగ్జిట్ పోల్స్ రానున్న సమయంలో పోలీసులు మరింత జాగ్రత్తగా వ్యవహరించారు. హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతమైన వాతావరణంలో ముగియడంతో అటు పోలీస్ శాఖ ఇటు హనుమాన్ భక్తులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.పాలేటి గంగమ్మ దేవాలయం వద్ద 36 అడుగుల అభయాంజనేయ స్వామి మారెళ్ళ గ్రామాలలో ఉదయం విఘ్నేశ్వర పూజతో వేడుకలకు అంకురార్పణ చేశారు. దీపారాధన చేసి పూజలు ప్రారంభించారు. ఆలయ పూజారుల ఆధ్వర్యంలో రుద్రసూక్తమ ఫలపంచామృతాలు 14రకాల ద్రవ్యాలతో స్వామివారికి విశేష అభిషేకాలు చేశారు. అనంతరం హెూమాలు చేపట్టారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. అత్యంత వైభవంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ఉప్పుగుండూరులో...

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు శ్రీ వేణుగోపాలస్వామి ఆళ్వారాజుల దేవస్థానంలోని దక్షిణ ముఖ శ్రీఆంజనేయస్వామి హనుమాన్ జయంతి వేడుకలు శనివారం దేవస్థాన చైర్మెన్ పెంట్యాల జ్యోతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూజారి దీవి శ్రీధర్ బాబు హనుమజయంతి విశిష్టత గురించి వివరించారు ఈకార్యక్రమంలో అత్యధిక దంపతులు హనుమజయంతి వేడుకల్లో పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అదేవిదంగా ఊరచెరువులో వేంచేసిఉన్న శ్రీఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజయంతి వేడుకలు నిర్వహించారు అదేవిదంగా వినాయకస్వామి దేవస్థానంలో చంద్రపాటి కృష్ణప్రసాదు హనుమజయంతి సందర్భంగా ఆంజనేయస్వామి రూపులు అరటిపండ్లు నిమ్మకాయలు పానకం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గ్రామంలో సామాజిక సేవా కార్యకర్త టి సామ్యూల్ ఆధ్వర్యంలో చిన్నారులు నెలరోజులపాటు నేర్చుకున్న సాంస్కృతిక కార్యక్రమాలను ఈ సందర్భంగా కమ్మవారి శ్రీరామమందిరం వద్ద ప్రదరించిన కార్యక్రమం పలువుర్ని ఆకట్టుకుంది.

ఉగ్రన్న గెలవాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పట్టణంలోని శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానంలో టిడిపి యువ నాయకులు పట్టణ రెండో ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మిత్రబృందం శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పి రామ్మూర్తి, కె.కోటి, జి. మాలకొండయ్య, ఎస్ .వెంకటేశ్వర్లు, ఎస్.కె అఫ్రిద్, కె.భాను, సాయి లక్ష్మణ్, చందు, జస్వంత్, హరీష్, పండు, భరణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వార్షికోత్సవం

విశాలాంధ్ర-మార్కాపురం : ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు 19వ వార్షికోత్సవం సందర్భంగా రీజనల్ మేనేజర్ మహేశ్వరం రఘురాం ఆధ్వర్యంలో శనివారం ఉదయం రక్తదాన శిబిరం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జార్జి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ రఘురాం మాట్లాడుతూ ఏపీజీబీ ఏర్పడి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని 19వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల సేవలు గురించి మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం 2023-24లో రూ 1,632 కోట్ల డిపాజిట్లు ,రూ. 2,360 కోట్ల రుణాల వ్యాపారం చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఈ బ్యాంక్ డిపాజిట్ పైన అన్ని ప్రభుత్వ బ్యాంకుల కంటే అధిక వడ్డీ ఇస్తుందని మరియు అధిక భద్రత కూడా ఇస్తుందని అన్నారు. అలాగే నూతన డిపాజిట్ పథకమైన ప్రగతి కుబేర్ రూ 444 డిపాజిట్ పై 444 రోజులకు అత్యధిక వడ్డీ7.5శాతం, సీనియర్ సిటిజెన్లకు 8శాతం ,సూపర్ సీనియర్ సిటిజనులకు 8.25శాతం వడ్డీ మరియు మహిళలకు అదనంగా 0.05శాతం లభిస్తుందని తెలిపారు. బ్యాంక్ అవతరణ దినోత్సవ సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని రీజనల్ మేనేజర్ మహేశ్వరం రఘురాం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీనియర్ మేనేజర ఎం. సంతోష్ కుమార్ ఎం .సందీప్ కె.వెంకట సాయి కె.స్వాములు, ప్రాంతీయ కార్యాలయం సిబ్బంది మార్కాపురం పట్టణం మరియు పరిసర ప్రాంత బ్రాంచ్ మేనేజర్లు ఖాతాదారులు పాల్గొన్నారు.

కొండపిలో పొగాకు గరిష్ట ధర రూ. 350

విశాలాంధ్ర-కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రంలో కేజీ పొగాకు ధర 350 రూపాయలకు పలికిందని కొండపి వేలం నిర్వహణ అధికారి జి సునీల్ కుమార్ తెలిపారు. జూగుంట అయ్యవారిపాలెం పీరాపురం జార్లపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1215 బేలను తీసుకొని రాగా, అందులో 1137 బెళు కొనుగోలు అయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 78 బెలను తిరస్కరించారు. గరిష్టధర 350 రూపాయలు కనిష్ట ధర 205రూపాయిలు. సరాసరి ధర 279.36 రూపాయలు పలికింది. వేలంలో 20 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో ఆలయ ధర్మకర్త భైరవానందస్వామి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని సీతా రామ, లక్ష్మణ మరియు 33 అడుగుల అభయాంజనేయ స్వామి వారికి పూజారి మణికంఠ శర్మ హనుమాన్ వ్రతం, ఆకు పూజల వంటి ప్రత్యేక పూజలను చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. పలువురు మాల దీక్షాపరులు ఇరుముడితో పొన్నూరు, శింగరకొండ తదితర క్షేత్రాలకు తరలి వెళ్ళారు. ఈ వేడుకలకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా మహబూబ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : దోస్తీ ఫౌండేషన్ చైర్మన్, స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్త కూరగాయల మార్కెట్ వద్ద గల దోస్తీ ఫౌండేషన్ కార్యాలయంలో మహబూబ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం మహబూబ్ని మిత్రులు దుశ్శాలువా, పూల దండలు, బొకేలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని భావించి గత పదేళ్లుగా పేదలకు, పేద విద్యార్థులకు దోస్తీ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామన్నారు. కరోనా కష్ట కాలంలో కూడా పేద కుటుంబాలకు నిత్య అవసర వస్తువులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, డాక్టర్ మొగిలి దేవ, సినీ నటులు దన్నారపు మస్తాన్‌రావు, పి కృష్ణారెడ్డి, షేక్ అల్లాభక్షు, షేక్ జానీ, పసుపులేటి వీరు, నత్తల శ్రీనివాస్, షేక్ మౌలాలి, గొల్లపూడి రవి, గొల్లపూడి శ్రీహరి,షేక్ సర్దార్ భాష, ఒంగోలు మురళీకృష్ణ, ఆర్టీసీ కృష్ణ రెడ్డి, తన్నీరు సురేష్, షేక్ బాజీ పాల్గొన్నారు.

కొలతలతోనే గిట్టుబాటు వేతనం

విశాలాంధ్ర-దొనకొండ: ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న వారు కొలతల ప్రకారం చేస్తేనే గిట్టుబాటు వేతనం వస్తుందని ఏపీఓ తగరం దేవయ్య తెలిపారు. మండలంలోని వద్దిపాడు, సంగాపురం, దొనకొండలో జరుగుతున్న పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్న దృష్ట్యా ఉదయాన్నే పనికి రావాలని, ఎండ పెరిగేలోపు కొలతల ప్రకారం పని ముగించుకుని వెళ్ళాలంటూ సూచించారు. పనులు చేసిన వారికి వేతనాలు ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నట్లు వివరించారు.

ఏపిటిఎఫ్‌తోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర - కనిగిరి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఏపీటీఎఫ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల పేర్కొన్నారు. శనివారం కనిగిరి ఎమ్మెస్సార్ రోడ్‌లోని ఏపీటీఎఫ్ జోనల్ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలల పరిరక్షణకు ఏపిటిఎఫ్ సభ్యులు కృషి చేయాలని తెలియజేశారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ కనిగిరిలోని ఆరు మండలాల ఉపాధ్యాయుల సౌలభ్యం కోసం కార్యాలయం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, ఉపాధ్యాయులు కార్యాలయ సేవలు వినియోగించుకోవచ్చని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి బి.రఘుబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమంలో కనిగిరి కీలకపాత్ర వహిస్తుందని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు వాకా జనార్దన్

రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యమంలోనూ కనిగిరి కార్యకర్తలు ముందు ఉంటారని తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం జరిగే ఉద్యమంలో ఏ పిటిఎఫ్ సభ్యులు కీలకంగా వ్యవహరించాలని తెలియజేశారు. రాష్ట్ర కౌన్సిలర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ కనిగిరి జోన్‌లోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్‌లో సభ్యులుగా చేరి సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఐ విజయ సారథి, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ యం వి కృష్ణయ్య, జిల్లా సబ్ కమిటీ సభ్యులు బీ శేషారావు, పి.హనుమంతరావు, సిహెచ్ శివరామకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్లు నారాయణరెడ్డి, జె.వెంకటేశ్వర్లు, కే శ్రీనివాసరావు మరియు కనిగిరి జోన్ నాయకులు హజరత్ రెడ్డి దండే శ్రీనివాసులు కెవి సుబ్బయ్య పాకల శ్రీనివాసులు, కే.రామ్మోహన్, జేవన్ ఆనందబాబు, తోట శ్రీనివాసులు, ఎన్ రమేష్ బాబు, ఓ వెంకటేశ్వర్లు బివిఎస్ ప్రసాద్, బి హరిబాబు, మచ్చ ప్రసాద్, ఇంద్ల ప్రసాద్, జీ రామకృష్ణ, షేక్ రెహానా, పి అరుణ, షేక్ నయీమ్, పెన్నా వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, నజీర్, జీ.శ్రీహరి, యం.రాములు, చిన్న నారాయణ, పి మాలకొండయ్య, బత్తుల రవీంద్ర, జీ ప్రభాకర్, కె వి.భాస్కర్ రెడ్డి, 6 మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేసవి భత్యం ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

విశాలాంధ్ర - టంగుటూరు : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వేసవి భత్యం ప్రభుత్వ పునరుద్ధరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కందులూరులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల పని ప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం బృందం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలను ప్రోత్సహించే ఉద్దేశంతో గతంలో ఫిబ్రవరి నెలలో చేసిన పనికి 20% మార్చి నెలలో 30% ఏప్రిల్ మే నెలలో 35 శాతం వేతనాన్ని పెంచి అదనపు పారితోషకంగా ఇచ్చేవారని తెలిపారు. ప్రస్తుతం దాన్ని రద్దు చేయడం అన్యాయమని అన్నారు. గత వారం రోజులుగా రాష్ట్రంలో 50 డిగ్రీల స్థాయిలో ఎండలు కాస్తున్నాయని, తీవ్రమైన వడగాల్పు వీస్తున్నాయని, అయినా పేదలు పొట్టకూటి కోసం

ఈ పనులకు వస్తున్నారని తెలిపారు. అటువంటి స్థితిలో ఏదైనా ఊహించని ప్రమాదం జరిగితే వారి జీవితాలు అస్తవ్యస్తమవుతాయని అన్నారు. మానవతా హృదయంతో పేదలను ఆదుకునేందుకు గతంలో ఇచ్చిన విధంగానే సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో పలుగు, పార,తట్ట లాంటి పనిముట్లు ప్రభుత్వ నిధులతో కొని ఉపాధి హామీ కూలీలకు ఇచ్చే వారని, వాటిని కూడా తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఈ పథకం ద్వారా పేదల చేతుల్లోకి ప్రభుత్వం నిధులు వస్తే అవి వారి కొనుగోలు శక్తిని పెంచుతాయని పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. దేశంలో 20 కోట్ల మంది పేదలు పనిచేస్తున్న ఉపాధి హామీకి నిధులు పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వాలు ఈ డిమాండ్లను సానుకూలంగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజస్ మాట్లాడుతూ కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, పని అడిగిన వారందరికీ పని కల్పించాలని, లేదా చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరారు. ప్రతి సంవత్సరం 100 రోజుల పనికి ప్రణాళిక రూపొందించగా అవి 50 రోజుల్లోపే అయిపోతున్నాయన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులవల్ల పని దినాలు తగ్గుతున్నాయని దాన్ని దృష్టిలో ఉంచుకొని ఏడాదికి ప్రభుత్వం 200 రోజులకు పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెదరావిపాడు, వేంపాడు, ఉల్లగల్లు, పసుపుగల్లు, పులిపాడు, బొప్పూడివారిపాలెం, మారెళ్ల, ముండ్లమూరు, నాయుడుపాలెం గ్రామాలలో శనివారం భక్తులు ఆలయాల వద్ద పొంగళ్లు పొంగించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి దుర్భాకుల నగేష్ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.

రైజ్ ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర - ఒంగోలు : కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ శనివారం రైజ్ ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఈ కాలేజీలో ఈనెల 4వ తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో వీటికి సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను ఎస్.పి గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి పరిశీలించారు. ఈ ప్రాంగణంలోకి ప్రవేశించే అభ్యర్థులు, ఏజెంట్లు, సిబ్బంది, అధికారులకు నిర్దిష్టంగా పార్కింగ్ స్థలాలు కేటాయించడంతో పాటు వారికి ఈ విషయాలు తెలియజేసేలా సైన్స్‌బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని ఎస్.పి.కి ఆయన చెప్పారు. ప్రాంగణంలో తిరుగకుండా వీరికి కేటాయించిన గదులలోకే వెళ్లేందుకు ప్రత్యేకంగా బారికేడ్లు, సైన్స్‌బోర్డులు ఏర్పాటు చేయాలని

అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములకు వేసిన సీలును, కౌంటింగ్ హాళ్లను సిద్ధం చేస్తున్న తీరును కూడా కలెక్టర్ పరిశీలించారు. రౌండ్ల వారీగా ఫలితాలకు సంబంధించిన రిపోర్ట్లు తయారు చేసి ఎలక్షన్ కమిషన్కు మరియు మీడియాకు పంపించాల్సి ఉన్నందున హైస్పీడ్ ఇంటర్నెట్ ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రిపోర్ట్స్ తయారు చేయడంలో కంప్యూటర్ ఆపరేటర్లు అంకితపరంగా ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇలాంటి విషయాలలో అప్రమత్తత చేయడానికి ఏవిధంగా కౌంటింగ్‌కు సన్నద్ధం కావాలో సిబ్బందికి అవగాహన కల్పించడానికి సోమవారం శిక్షణ కార్యక్రమంతో పాటు డ్రైరన్ కూడా నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన దద్దాల

విశాలాంధ్ర - కనిగిరి : ప్రజలందరికీ మేలు జరిగేలా ప్రజా సంక్షేమ ప్రభుత్వం రావాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ శనివారం కొత్తూరు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు భోజనం స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జడ్పిటిసి మడతర కస్తూరి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, కౌన్సిలర్ ,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ డిప్లొమా కోర్సులకు నోటిఫికేషన్ విడుదల

విశాలాంధ్ర-దర్శి : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహించే వ్యవసాయ డిప్లొమా కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపాల్ మరియు హెడ్ డాక్టర్ పి సంధ్యారాణి శనివారం తెలిపారు. ఈ కోర్సులకోసం దరఖాస్తు చేసుకొనుటకు 10వ తరగతి పాస్ అయిన వారితో పాటు ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు 2023 ఆగస్టు 31వ తేది నాటికి 15 నుంచి 22 సంవత్సరాలు మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. 2002 ఆగస్టు 31వ తేదీ నుండి 2009 ఆగస్టు 31వ తేదీ లోపు జన్మించి ఉండాలన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో ఇంగ్లీషు చదివిన వారికి మునిసిపాలిటీలలో చదివిన వారికి 75:25 నిష్పత్తిలో సీట్ల కేటాయింపు ఉంటుందని వివరించారు. స్థానికులకు ఎవరికైనా సందేహాలు ఉంటే స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం దర్శి, వ్యవసాయ పాలిటెక్నిక్, దర్శిలో సంప్రదించాలని తెలిపారు. అలాగే వివరాల కోసం వ్యవసాయ పాలిటెక్నికక్ ప్రిన్సిపాల్ కార్యాలయ వేళలలో సంప్రదించాలని తెలిపారు.

గొడవలు జరిగితే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర - పుల్లలచెరువు : సార్వత్రిక ఎన్నికలు కౌంటింగ్ సందర్భంగా గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఫిరోజ్ ఫాతిమ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అభ్యర్థులు పార్టీల గెలుపు ఓటములపై, గొడవలకు దిగటం చేస్తే కేసులు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. కేసులలో ఇరుక్కొని యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. ఒక్కసారి పోలీస్ కేసు నమోదు అయితే జీవితాంతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. గ్రామ పెద్దలు, అన్ని పార్టీ నాయకులు సంయమనం పాటించి గొడవలు లేకుండా చూసుకోవాలన్నారు. అనుమానం వచ్చిన చోట బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. కర్ఫ్యూ అమల్లో ఉందని ఉందన్న నలుగురు కంటే ఎక్కువ ఉండదని బాణాసంచాలు కేకులు ఊరేగింపులు చేయొద్దని హెచ్చరించారు.

భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి వేడుకలు

విశాలాంధ్ర - రేపల్లె : హనుమ జయంతి సందర్భంగా శనివారం రేపల్లె పట్టణంలోని చంద్రమౌళి పార్క్ ప్రక్కనగల వీరాంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో భక్తులు జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండి భక్తులు దేవాలయానికి వచ్చి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు స్వామివారికి కళ్యాణం తడికలపూడి వారిచే 108 సార్లు హనుమాన్ చాలీసా, మూడో తేదీ హనుమత్ హోమం అర్చకులు చంద్రశేఖర్ తెలిపారు. ఇదేవిధంగా రేపల్లె పట్టణ పరిసర ప్రాంతాల్లోని పలు ఆంజనేయస్వామి దేవాలయాల్లో హనుమ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో భక్తులు ఘనంగా జరుపుకున్నారు.

300 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లపు ఊటను ధ్వంసం చేశామని నగరం సెబ్ సీఐ అర్.యు.వి.ఎస్. ప్రసాద్ తెలిపారు. శనివారం అయన మాట్లాడుతూ నగరం సెబ్ స్టేషన్ పరిధిలోని నగరం మండలం జిల్లెపల్లి గ్రామంలో దాడులు నిర్వహించగా ఆ గ్రామం ఉత్తర దిక్కున ఉన్న మురుగు కాలువ కట్ట అంచున నిల్వ ఉన్న సుమారు 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని చెప్పారు. నగరం సెబ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా నాటు సారా తయారు చేసిన, అమ్మకాలు జరిపిన వారి పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తఈ దాడిలో సెబ్ సెబ్ సిబ్బంది గోపి, కృష్ణ పాల్గొన్నారు.

భూగర్భ జలాలు తగ్గటంతోనే నీటి సమస్య

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి పట్టణంలో భూగర్భ జలాలు తగ్గిపోవటంతోనే నీటి ఎద్దడి నెలకొన్న ఉందని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అన్నారు. శనివారం సమస్య పరిష్కారంలో భాగంగా కనిగిరి పట్టణంలోని ఎనిమిదో వార్డులోని ఉప్పు రోడ్డులోని ప్రజల నీటి సమస్య ఉందని వార్డు ప్రజలు చైర్మన్ దృష్టికి తేగా వెంటనే చైర్మన్ ఆ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతంలో నీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. అంతేకాకుండా శాశ్విత పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. అప్పటివరకు ప్రజలు నీటి సమస్య పరిష్కారంలో కూడా భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాస్మిన్ ఆజాద్ మాజీ పంచాయతీ సభ్యులు సయ్యద్ నాయిబ్ రసూల్ రసూల్, ప్రసాదు, గురు స్వామి, చుండూరి సత్యనారాయణ, కంచర్ల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వ్యవసాయ కళాశాల

79వ వార్షిక హాస్టల్ దినోత్సవం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వ్యవసాయ విద్యార్థులు వ్యవసాయ విద్యను కేవలం ఉద్యోగ సముపార్జన కోసం మాత్రమే కాక వ్యవసాయ పారిశ్రామిక కేంద్రాలను స్థాపించే లక్ష్యంతో చదివితే అది రైతు సంక్షేమ కోసం దోహదపడటమేకాక అనేక మందికి ఉపాధి కల్పిస్తుందని ప్రిజం క్రాప్ సైన్స్ డైరెక్టర్ సి.హెచ్.వి.వి.సాంబశివరావు తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాల 79వ వార్షిక హాస్టల్ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్య ద్వారా అద్భుతాలు సాధించి అన్నదాతకు దోహదపడే ఆధునిక టెక్నాలజీలను సృష్టించవచ్చున్నారు. అభివృద్ధి చెందిన ఇతర దేశాలలోని వ్యవసాయ విద్య కంటే భారతదేశంలోని వ్యవసాయ విద్య ఉన్నత ప్రమాణాలతో ఉంటుందన్నారు. విద్యార్థులు తామే సొంతంగా ఎదగాలనే ఆశయాన్ని కలిగివుండాలన్నారు. ఎంటర్ ప్రెన్యూర్లుగా కంపెనీలను స్థాపించి తమ కష్టమే తమ పెట్టుబడిగా భావించి సాగితే ఉత్తమ ఫలితాలను సాధిస్తారన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జి.యస్.టి అడిషనల్ కమిషనర్ పి.రామ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ ఆహ్లాదంగా సాగుతుం దని పట్టా పుచ్చుకుని బాహ్య ప్రపంచంలోకి వచ్చాక ప్రపంచ ధోరణి అర్థం కావడంలో ఆందోళన కలుగుతుందన్నారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకొని చదవాలన్నారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ వాడకం పట్ల అప్రమత్తంగా ఉండాలని, దానికి బానిసలు కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జిని కూడా పెంపొందించుకోవాలన్నారు. సమయపాలన పట్ల కచ్చితత్వాన్ని అలవరచుకున్న వారు మాత్రమే బంగారు భవిష్యత్తును పొందగలరన్నారు. సభకు అధ్యక్షత వహించిన డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ పి. సాంబశివరావు విద్యార్థులు తమ మానసిక శక్తిని పెంపొందిం చుకోవాలని సూచన చేయగా, రిజిస్ట్రార్ డాక్టర్ కే.గురువారెడ్డి కళాశాలలో హాస్టల్ వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానన్నారు.

అసోసియేట్ డీన్ డాక్టర్ వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలలో బాలికల కోసం అధునాతన వసతులతో నూతన వసతి గృహ నిర్మాణానికి రూ.5.4 కోట్లు రూపాయలు మంజూరు చేయబడ్డాయని, భూమి పూజ కూడా నిర్వహించబడిందన్నారు. అథ్లెటిక్స్‌లో ప్రోత్సహించడానికి 400 మీ రన్నింగ్ ట్రాక్ కూడా సిద్ధం చేయబడుతుందన్నారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాలలో కూడా విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామ న్నారు. తొలుత బాలుర హాస్టల్ వార్షిక నివేదికను హాస్టల్ వార్డెన్ డాక్టర్ కె.చంద్రశేఖర్, బాలికల హాస్టల్ నివేదికను వార్డెన్ డాక్టర్ వి.ప్రసన్నకుమారి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి కేడెట్లకు సర్టిఫికెట్లు, హాస్టల్ సిబ్బందికి నూతన వస్త్రాలు బహూకరించారు. లక్కీ డిప్ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.ఆర్ కోటేశ్వరరావు నిర్వహించగా, డాక్టర్ పులి మోహన్‌రావు వందన సమర్పణ చేశారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని పలు గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని దోర్నాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గల శ్రీ ఆంజనేయ స్వామికి, మరియు మండలంలోని ఆయన ముక్కుల, బోడె నాయక్ తండా, ఎడవల్లి, తిమ్మాపురం, మరియు పలు గ్రామాలలో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలను ఘనగ నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే ఆంజనేయ స్వామికి ఆకు పూజలు నిర్వహించారు. బాడీ నాయక్ తండలో. ఎంపీపీదంపతులు. గుమ్మా పద్మజ యల్లేష్, లు మరియు జడ్పీటిసి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని అయిన మొక్కుల గ్రామంలో, ఎడవల్లి గ్రామంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అన్ని గ్రామాలలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.దీపారాధన చేసి పూజలు ప్రారంభించారు. ఆలయ పూజారుల ఆధ్వర్యంలో రుద్రసూక్తమ ఫలపంచామృతాలు 14రకాల ద్రవ్యాలతో స్వామివారికి విశేష అభిషేకాలు చేశారు. అనంతరం హెూమాలు చేపట్టారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. అత్యంత వైభవంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా ధ్వజస్తంభ ఊరేగింపు

విశాలాంధ్ర - ముండ్లమూరు : మండలంలోని కొమ్మవరం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠించేందుకు గాను శనివారం గ్రామానికి ధ్వజస్థంభాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ధ్వజస్థంభ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు వెంకాయమ్మకు ఘనస్వాగతం పలికారు. ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్రంథాలయాలపై అవగాహన

విశాలాంధ్ర - పెద్దదోర్నాల : మండల కేంద్రమైన దోర్నాలలోని విద్యార్థులు ప్రాథమిక వేసవి విజ్ఞాన శిబిరం క్లాసులను స్థానిక గ్రంథాలయంలో వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఈ వేసవి శిబిరంలో దాదాపు రోజులపాటు నిర్వహించారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఈ శిబిరంలో పాల్గొన్నారు. విద్యార్థులకు గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవడం ద్వారా మేధాశక్తి పెరుగుతుందని తెలియజేశారు. ఈ ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు డి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. పిల్లలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం అయినది. ఈ పోటీలలో మొదటి బహుమతి జి.శరణ్య, రెండో బహుమతి ఎం.సుప్రియ, మూడో బహుమతి ఎస్.డేవిడ్ గెలుపొందడం జరిగింది. తర్వాత విద్యార్థిని విద్యార్థులతో కథలు చదివించడం వారితో కథలు చెప్పించడం డాన్స్ ప్రోగ్రాం స్పోకెన్ ఇంగ్లీష్, మొదలగు కార్యక్రమంలో నిర్వహించడమైనది 15 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

సేవే మా ధ్యేయం.. యువతలో స్ఫూర్తి మా లక్ష్యం..

సయ్యద్ తాహిర్ అహ్మద్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లెకు చెందిన అహ్మదీయ ఎడ్యుకేషన్ సొసైటీ 2003 సంవత్సరంలో స్థాపించి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సెక్రెటరీ సయ్యద్ తాహెర్ అహ్మద్ అన్నారు. అత్యుత్తమ సేవా ప్రశంసా పత్రమును జిల్లా కేంద్రమైన బాపట్లలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా చేతుల మీదగా అందుకున్నారు. బాపట్ల జిల్లాలో నెహ్రు యువ కేంద్ర, గుంటూరు స్థానిక ప్రభుత్వ యంత్రాంగం సహకారంతో యువతకు ఉచిత న్యాయ సేవా సదస్సులు, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సులు, హెల్త్ ఐ క్యాంప్స్ నిర్వహణ వంటి కార్యక్రమంలలో సహకారం, నిరుపేద యువతకు విద్య, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు అందించడం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించినందుకు అత్యుత్తమ సేవా ప్రశంసా పత్రంను అందుకున్నారు. 2017లో గుంటూరు జిల్లా బెస్ట్ యూత్ అసోసియేషన్ అవార్డు 25000 నగదు పారితోషికం అందుకున్నారు. ఈ సందర్భంగా సయ్యద్ తాహెర్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అత్యుత్తమ సేవ ప్రశంసాపత్రాన్ని పొందడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. నెహ్రు యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు వీలుగా మండల స్థాయి జిల్లా స్థాయి బ్లాక్ లెవెల్ ఆటలు పోటీలు నిర్వహిస్తూ వారిలో చైతన్య నింపుతున్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలువురు ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అవార్డులు అందుకుని సేవే మా లక్ష్యం యువతుల స్ఫూర్తి నింపడమే ప్రధాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎండిఎం నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - వేమూరు : ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్నం భోజన ఎండిఎం నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అందించాలని వేమూరు ఎంఈఓ-2 రోజ్ ల్యాండ్ సూచించారు. శనివారం జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండలంలోని ఎండిఎం నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్వాహకులు వంటశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎంఈఓ-1 వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, సిఆర్‌పిలు, ఎండిఎం నిర్వాహకులు ఉన్నారు.

ఘనంగా హనుమజ్జయంతి

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలో హనుమత్ జయంతి వేడుకలు శనివారం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండే దేవాలయాలు అన్ని భక్తులతో కిటకిటలాడగా ఆంజనేయ నామస్మరణతో గ్రామ సీమలు పులకించిపోయాయి. గ్రామాల్లోని స్వామి వారి దేవాలయాలను విద్యుత్తు దీపాలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. విగ్రహాలను రంగు రంగుల పూలతో, ఫలాలతో, తులసి మాలలతో నయనానంద కరంగా అలంకరించి, విగ్నేశ్వర పూజ, పుణ్యావచన, అఖండ స్థాపన, పంచామృత అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు. నక్కబొక్కలపాడు, అంబడిపూడి, కొప్పెర పాడు కొత్తపాలెం తదితర గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, పలు గ్రామాలలో సాయంత్రం వేళ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట ప్రదర్శనలు, బృందావన భజన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చీరాల : ప్రమాదవశాత్తూ రైల్వే గేటు దాటుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన కారంచెడు రైల్వే గేటు వద్ద జరిగింది. గుర్తు తెలియని వ్యక్తి సుమారు వయస్సు 30లు కలిగి రైల్వే గేటు దాటుతున్న సమయంలో విజయవాడ వైపు వెళ్తున్న రైలు ఢీకొనడంతో మరణించాడు. అతని ఆచూకీ తెలిసినవారు చీరాల రైల్వే ఎస్ఐ చరవాని 9440627646ని సంప్రదించాలని రైల్వే పోలీసులు తెలిపారు.

పిల్లలు పనిలో కాదు... బడిలో ఉండాలి

విశాలాంధ్ర - చీరాల : చదువుకునే పిల్లలు బడిలో ఉండాలి కానీ పనిలో కాదని ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థులను తల్లిదండ్రులు బడికి పంపించాలని బడి బాట డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. శనివారం చీరాల విఠల్ నగర్ సచివాలయ పరిధిలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఉన్నత భవిష్యత్తు కలిగిన బాలలను తల్లిదండ్రులు బడికి పంపించాలన్నారు. ఐదు నుంచి పదో తరగతి వరకు చదువును మధ్యలో ఆపిన పిల్లలు మళ్ళీ బడికి వెళ్లేందుకు బడి బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. బడి బాట విజయవంతం చేసేందుకు తల్లిదండ్రులు కలసి రావాలని పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతామన్నారు. చదువుకున్న

సమాజం ఏర్పడినప్పుడే కుటుంబ అభివృద్ధి, సమాజ అభివృద్ధి జరుగుతుందని పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆవుల కల్యాణి, పుష్పలత, సాంబశివరావు, కార్ప్స్ డైరెక్టర్ మేరీ, దేవమని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నసమారాధన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : హనుమ జయంతిని మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.మండల పరిధిలోని అన్ని గ్రామాలలో హనుమంతుని విగ్రహానికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామం చివరను మొదటిలో హనుమంతుని విగ్రహాలు ప్రతిష్ఠించడం ఈ మధ్యకాలంలో పరిపాటిగా మారింది. దీనితో ఆయా గ్రామాలకు చెందిన భక్తులు హనుమంతునికి పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక చెన్నకేశవ నగర్‌లో ఉన్న

అభయాంజనేయ స్వామి దేవస్థానంలో వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మరో రెండు రోజుల్లో ఎన్నికల ఫలితాలు వస్తున్నందుతో ప్రజలలో తీవ్రమైన ఉత్కంఠత నెలకొంది.మండలంలో ఏ నలుగురు ఒకచోట చేరిన ఇదే చర్చ కూటమి గెలుస్తుందని కొందరు వైసీపీనే మరోమారు అధికారాన్ని నిలబెట్టుకుంటుందని కొందరు పందాలు కడుతున్నారు. శనివారం సాయంత్రం ప్రసారమాధ్యమాల్లో వచ్చిన ఎగ్జిట్ పోల్స్ ప్రజలను మరింత గందరగోళానికి గురిచేశాయి. కొన్ని చానల్స్ అయితే కూటమికి మరికొన్ని వైసీపీకి అనుకూలంగా వార్తలు ప్రసారం చేయడంతో ప్రజలలో ఉత్కంఠత తారస్థాయికి చేరింది. ఇప్పటికే కోట్లల్లో పందాలు జరిగినాయి అని పందెం రాయుళ్లు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. శనివారం కూడా కొందరైతే కూటమి వైపు లక్షకు లక్షన్నర ఇస్తామంటూ కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే చిన్న వారి దగ్గర నుండి ఆస్తివరుల వరకు రాష్ట్ర పీఠం మీద అసెంబ్లీ సీటు మీద పందాలు కాశారు. ఈనెల నాలుగవ తేదీన వెలువడే ఫలితాలు ఎవరిని నెగ్గిస్తాయో చూడాల్సిందే.

జాతీయ ఉపాధి హామీ పథకం పనుల వేతనాలలో జాప్యం

విశాలాంధ్ర - రేపల్లె : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రేపల్లె మండలంలో గుంటూరుపల్లి గ్రామంలో జరుగుతున్న కాలువల మరమ్మత్తు పనులు ప్రారంభమై మూడు వారాలైనప్పటికీ రోజు వారి రావలసిన వేతనాలు అందక కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సుమారు 60 మంది కూలీలు ఉపాధి హామీ పథకం కింద పనులను మూడు వారాలుగా చేస్తున్నారు. మూడు వారాలైనప్పటికీ రోజువారి కూలి ఇవ్వటంలో అధికారులు జాప్యం చేయటంతో సదరు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేసిన పనికి దినసరి వేతనం సమయానికి అందక ఈ మట్టి పనులతో ఎండలో పనిచేస్తున్నామని అయినప్పటికీ సంబంధిత మండల స్థాయి అధికారులు తమ గురించి పట్టించుకోకపోవడం పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పర్యవేక్షణ అధికారులు స్పందించి జరుగుతున్న పనులను పర్యవేక్షించి కూలీలకు ఇవ్వవలసిన వేతనాలు వెంటనే చెల్లించి కూలీలను ఆదుకోవాలని, పనులు నిరంతరం ఆటంకం లేకుండా జరిగే విధంగా సంబంధిత శాఖ అధికారులు, సూపర్‌వైజర్లు, చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర - చీరాలత : వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఇరువురికి గాయాలైన ఘటన చీరాల పట్టణంలో చోటు చేసుకున్నాయి.స్థానికుల సమాచారం మేరకు చీరాల రైల్వే ఓవర్ బ్రిడ్జి మీదుగా ఒంగోలుకు చెందిన వ్యక్తి కేశవ్ మద్యం సేవించి ద్విచక్రవాహనంపై వేగంగా వెళుతూ ఎదురుగా వస్తున్న కారును గుద్ది కింద పడగా స్వల్ప గాయాలయ్యాయి. తక్షణమే చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. పేరాల సెంటర్లో కంభం ప్రాంతానికి చెందిన పాదచారుడు పవన్ మద్యం మత్తులో వస్తూ ఉండగాఎదురుగా వస్తున్న ట్రాక్టర్ వెనుక చక్రం కింద ప్రమాదవశాత్తు కాలు పడి నుజ్జు నుజ్జు అవ్వగా స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసి తక్షణమే గుంటూరుకు తరలించారు.

ఉత్సాహంగా వేసవి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - అద్దంకి : గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో అద్దంకి శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులు ఉత్సాహంగా సాగుతున్నాయి. శనివారం శిక్షణ తరగతులకు 16 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరికి స్థానిక సాయి పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ వీర్రాజు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించారు. బల్లికురవ విశ్రాంత గ్రంథ పాలకులు అడ్డగడ్డ రమేష్ బాబు శిక్షణా తరగతులకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. శిక్షణా తరగతులను గ్రంథపాలకులు చుండూరి సుగుణరావు పర్యవేక్షించారు.

ఆంజనేయునికి కొండయ్య పూజలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : శ్రీ హనుమంతుని జన్మదినోత్సవం సందర్భంగా చీరాల నియోజకవర్గ తెదేపా, భాజపా, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని బుర్లవారిపాలెం, ఈపురుపాలెం, బోయినవారిపాలెం గ్రామాలలో ఉన్న స్వామి వారి ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. మద్దులూరి మాలకొండయ్య మజ్జిగ పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉన్న ప్రస్తుత సమయంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రంలలో మజ్జిగ పంపిణీ చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక తెదేపా, భాజపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి గుండె చప్పుడు... అద్దంకి కథలు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి గుండె చప్పుళ్ళు అద్దంకి కథలని ప్రముఖ రచయిత ఆర్వి రాఘవరావు అన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి రచించిన అద్దంకి కథలు పుస్తకావిష్కరణ కార్యక్రమం శనివారం స్థానిక మారం వారి సేవాసదనంలో జరిగింది. పుస్తకావిష్కరణలో పాల్గొన్న రచయిత ఆర్వి రాఘవరావు మాట్లాడుతూ అద్దంకి వైభవానికి ముంజేతి అద్దం అద్దంకి కథల పుస్తకమన్నారు. అద్దంకి గ్రామ శిథిలాల వెనక దాగిన ఎన్నో రహస్యాలను తెలుసుకోవడానికి చరిత్ర పుటలను తవ్వి అద్దంకి కథలు అనే పుస్తకాన్ని రూపకల్పన చేసిన పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి అభినందనీయుడని పుస్తకాన్ని సమీక్షించిన అన్నమనేని వెంకటరావు అన్నారు. అనంతరం సాహితీ మిత్రమండలి సభ్యులు పుట్టంరాజు రచించిన అద్దంకి కథలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిఎం సత్యనారాయణ, ఒరుగంటి శ్రీనివాసరావు, అద్దంకి లేవీ ప్రసాదు, సంధి రెడ్డి శ్రీనివాసరావు, మారం కోటేశ్వరరావు, తమ్మన శ్రీనివాసరావు, కూరపాటి రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - యద్దనపూడి : హనుమాన్ జయంతిని మండలంలో అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. అనంతవరం గ్రామంలో వేణు గోపాల స్వామి ప్రాంగణంలో వెలసియున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలను అర్చకులు నారాయణాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామివార్లకు హనుమ జన్మదినోత్సవ వేడుకల క్రతు నిర్వహణ ఆగమోక్తంగా నిర్వహించారు. విశ్వక్సేన పుణ్యాహమండపారాధనలు తదుపరి మూల విరాట్‌ల విశేష అర్చనాది కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా భక్తులు మహిళ భక్తులు దీక్షా పూర్వక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఆంజనేయ చిత్రపటంతో ఉత్సవం జరిపి ప్రారంభం చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిపారు. హనుమాన్ పారాయణ దీక్ష పూర్ణాహుతి నేడు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల నిబంధనలు పాటించాలి

ఆర్వో వసంత రాయుడు

విశాలాంధ్ర - వేమూరు : ఎన్నికల కౌంటింగ్‌కు హాజరయ్యే రాజకీయ పార్టీలకు చెందిన కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వేమూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వసంత రాయుడు సూచించారు. శనివారం వేమూరు మండల పరిషత్ కార్యాలయం రోశయ్య మీటింగ్ హాల్లో కౌంటింగ్‌కు హాజరయ్యే రాజకీయ పార్టీల కౌంటింగ్ ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 7 గంటల కల్లా కౌంటింగ్ హాలుకు హాజరవ్వాలని ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందన్నారు. వారి వద్ద పెన్ను, పేపర్ తప్ప ఎటువంటివి ఉండకూడదన్నారు. సెల్ ఫోన్ కౌంటింగ్ హాల్‌కి అనుమతించబడదని గుర్తు చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా అనుసరించిన ఏజెంట్లను బయటికి పంపించేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాల్‌లో ప్రవర్తించాల్సిన విధానంపై పలు సూచనలు చేశారు. ఆయనతో పాటు డీఎస్పి మురళీకృష్ణ, వేమూరు, చుండూరు, సిఐలు రామకృష్ణ, శ్రీనివాసరావు, వేమూరు తహశీల్దార్ తదితరులు ఉన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా జూన్ నెలలో జిల్లా వ్యాప్తంగా డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలలో భాగంగా పట్టణంలోని పలు ఆధ్వర్యంలో హోటల్స్, బేకరీలు, మెకానిక్ షాప్‌లు, వివిధ షాపులలో తనిఖీలు నిర్వహించారు. షాపు యజమానులకు బాల కార్మిక వ్యవస్థ, చట్టాలపై అవగాహన కల్పించినట్లు జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు లోపు బాలలను పనిలో పెట్టుకోరాదని, అలా ఎవరైనా చట్ట వ్యతిరేకంగా పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే వారిపై చైల్డ్ లేబర్ ఆక్ట్ ప్రకారం శిక్ష, జరిమానా విధించడం జరుగుతుందన్నారు. భారతదేశాన్ని బాల కార్మిక రహిత దేశంగా నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల లేబర్ ఆఫీసర్ ఆర్.అబ్రహం, చీరాల లేబర్ ఆఫీసర్ రామకృష్ణ, సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు బడుగు కిషోర్, మద్రిపాల నాగరాజు, షాడోస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ రాజా సల్మాన్, ఐసిడిఎస్ పురుషోత్తం వారి సిబ్బంది, సోషల్ వెల్ఫేర్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కార్మిక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే

పోలీస్ పవర్ చూపిస్తాం

ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - చీరాల : జిల్లాలో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించాలని ప్రయత్నిస్తే పోలీస్ పవర్ చూపిస్తానని బాపట్ల జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. శనివారం చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సందర్శించి ఎన్నికల పోలింగ్ సమయంలో చోటుచేసుకున్న వివిధ ఘటనలపై చీరాల నియోజకవర్గంలో నమోదైన కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా చీరాల నియోజకవర్గంలో తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు గురించి, నియోజకవర్గ పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నేటి నుండి జూన్ 5వ తేదీ వరకు సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాలలో పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశామని, పెట్రోలింగ్ పార్టీల ద్వారా నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కౌంటింగ్ సమయంలో చీరాల పట్టణం పై ప్రత్యేక నిఘా ఉంచామని, జూన్ 3 నుండి 5 తేదీల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎక్కడా ఎవరు ఒకేచోట చేరరాదన్నారు. రాజకీయ పార్టీ కార్యాలయాలు, అభ్యర్థుల గృహాలు, కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్‌లు తదితర ప్రదేశాలలో ఎవరు చేరవద్దని సూచించారు. చీరాల పట్టణంలో రెండు డ్రోన్ లతో నిఘా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా ఎక్కడైనా ఒకేచోట చేరి ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందన్నారు. చీరాల పట్టణంలో పాత నేరస్తులు, రౌడీషీటర్ ల కదలికలు ఎక్కువగా ఉన్నాయని, వారిపై నిరంతరం నిఘా ఉంచామని, వారు కౌంటింగ్ రోజు, ముందు రోజు, తరువాత రోజు బయట సంచరిస్తే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించాలని ప్రయతించే వారిపై తీసుకునే చర్యలు తీవ్రంగా వుంటాయని, దాని పర్యవసానాలు జీవితాంతం వారు అనుభవించ టవలసి ఉంటుందన్నారు. ఎన్నికల రోజు ఆ తర్వాత జరిగిన ఘర్షణలలో పాల్గొన్న వారిపై రౌడీ షీట్స్ తెరవడం జరిగిందని, వారు మరల ఏవైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలలో ఘర్షణలలో పాల్గొంటే అట్టి వారిని జిల్లా బహిష్కరణ విధిస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, దానికి అనుగుణంగా తగిన భద్రత చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని, ప్రతి ఒక్కరు పోలీస్ సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ బి ప్రసాద్,చీరాల నియోజకవర్గ పరిధిలోని పోలీస్ స్టేషన్ సిఐలు శేషగిరిరావు, సోమశేఖర్, నిమ్మగడ్డ సత్యన్నారాయణ, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, శివకుమార్, సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.